
## ముంబైలో రష్మిక మందన్నా.. ఏ సినిమా షూటింగ్‌లో ఉందో మరి..!



బ్యాక్ టు బ్యాక్ క్రేజీ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్ ఉంటుంది రష్మిక మందన్నా . ఈ భామ ఖాతాలో భారీ ప్రాజెక్టులే ఉండటం విశేషం. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌తో కలిసి కుబేర చిత్రంలో నటిస్తోంది. మరోవైపు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న పుష్ప ది రూల్‌లో శ్రీవల్లిగా సందడి చేసేందుకు రెడీ అవుతోంది. వీటితోపాటు బాలీవుడ్ మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సికిందర్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలన్నీ షూటింగ్ దశలో ఉన్నాయి. కాగా చిత్రీకరణలో భాగంగా ముంబైలో ల్యాండ్ అయింది రష్మిక. ఇంతకీ ఈ బ్యూటీ ఏ సినిమా కోసం ముంబైకి వెళ్లిందనే కదా మీ డౌటు. సికిందర్ షూట్ కోసం ముంబైకి వెళ్లింది. తొలి రోజు షూట్ లొకేషన్‌లో దిగిన ఫొటో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. తొలి షెడ్యూల్‌లో భాగంగా మెహబూబ్ స్టూడియోస్‌లో సల్మాన్ ఖాన్ అండ్ టీంపై ఏరియల్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సాజిద్ నడియాడ్వాలా ఇప్పటికే వెల్లడించాడు. తాజాగా నేషనల్ క్రష్ కూడా షూట్‌లో చేరిపోవడంతో ఎక్జయిట్‌కు లోనవుతున్నారు అభిమానులు, మూవీ లవర్స్.

సికిందర్‌ను 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నారు. ఈ మూవీలో విలన్‌గా సత్యరాజ్ కనిపించబోతున్నాడు. సముద్ర మట్టానికి 33 వేల అడుగుల ఎత్తులో ఎయిర్‌క్రాఫ్ట్‌లో సల్మాన్ ఖాన్‌పై వచ్చే సన్నివేశాలు చిత్రీకరించనున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్.

## విడుదల తేదీ ప్రకటించిన కరీనాకపూర్ 'ది బకింగ్‌హామ్ మర్డర్స్'




ఒకప్పుడు కథానాయికలు చిత్ర నిర్మాణంలోకి అడుగు పెట్టడం చాలా అరుదుగా జరిగేది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. నాయికలు కేవలం నటనకు మాత్రమే పరిమితమై పోకుండా తమ అభిరుచులను ప్రతిబింబించే కథాంశాల్ని ఎంచుకుంటూ సినీ నిర్మాణంలోకి ప్రవేశిస్తున్నారు. ఇప్పటికే హిందీ చిత్రసీమలో పలువురు అగ్ర కథానాయికలు ప్రొడక్షన్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చారు. తాజాగా ఆ జాబితాలోకి కరీనాకపూర్ చేరింది. బాలీవుడ్ బెబో కరీనాకపూర్ నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం 'ది బకింగ్‌హామ్ మర్డర్స్' ఈ సినిమాకు బాలీవుడ్ దిగ్గజ దర్శకుడు స్కామ్1992 ఛల్, షాహిద్, సిటీలైట్స్ చిత్రాల ఫేమ్ హన్సల్ మెహతా దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని అనౌన్స్ చేసింది.

ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 13న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇంగ్లాండ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. థ్రిల్లర్ జానర్‌లో కరీనా నటించబోతున్నట్లు తెలుస్తుంది. మహాన ఫిలిం బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమాను కరీనాకపూర్‌తో కలిసి శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్ నిర్మిస్తున్నారు.

## కార్తీ 'సర్దార్ 2' సెట్స్ పైకి వెళ్ళేది అప్పుడే.!

తమిళం నుంచి వచ్చి తెలుగులో స్టార్ నటుడిగా ఎదిగాడు కార్తీ. యుగానికి ఒక్కడు సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చి ఆవారా, నా పేరు శివ, ఖాకీ, ఖైదీ పొన్నియన్ సెల్వన్ చిత్రాలతో స్టార్ నటుడిగా ఎదిగాడు. ఇక కార్తీ గతేడాది నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం సర్దార్




పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులో రూ.100 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. సీక్వెల్‌ను అయితే ప్రకటించారు కానీ ఇప్పటివరకు పట్టాలెక్కలేదు. ఇప్పుడు తాజాగా ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సర్దార్ 2 షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కార్తీ ప్రస్తుతం మేయాలగన్ అనే సినిమా షూటింగ్ బిజీలో ఉన్నాడు.

## కొడుకు చేసిన పనికి ఎమోషనల్ అయిన రాఘవ లారెన్స్..



ప్రముఖ కోలీవుడ్ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ గురించి పెద్దగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తనదైన శైలిలో నటుడుగా, దర్శకుడుగా, డ్యాన్స్ మాస్టర్‌గా లారెన్స్ రాణిస్తున్నాడు. ఇక సినిమాలోనే కాకుండా రియల్ లైఫ్‌లోను పేదవారికి తనకు తోచినంత సహాయం చేస్తుంటాడు. ఇదిలావుంటే రాఘవ లారెన్స్ తన కొడుకు మీదా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.
నా స్నేహితులకు, ఫ్యాన్స్‌కు నమస్కారం.

## గుణశేఖర్ యుఫోరియా టీం నుంచి నయా అప్‌డేట్




టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ ఇటీవలే కొత్త సినిమాను ప్రకటించాడని తెలిసిందే. యుఫోరియా టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి షేర్ చేసిన షార్ట్ టైటిల్ వీడియో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. హోం బ్యానర్ గుణ హ్యాండ్ మేడ్ ఫిలిమ్స్‌పై నీలిమ గుణ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. కాగా ఈ సినిమా షూటింగ్ నేడు షురూ అయింది. అయితే ఈ మూవీలో నటీనటులెవరనే దానిపై మాత్రం ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. యూత్ ఫుల్ సోషల్ డ్రామా నేపథ్యంలో సమకాలీన సామాజిక సమస్యల నేపథ్యంలో సినిమా సాగనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. గుణశేఖర్ ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని సరికొత్త కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు షార్ట్ టైటిల్ వీడియోతో హింట్ ఇచ్చేసి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. మరి మేకర్స్ నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై క్లారిటీ ఏమైనా ఇస్తారేమో చూడాలి.

## సుధీర్ బాబు పాన్ ఇండియా సూపర్ న్యాచురల్ థ్రిల్లర్



హిట్, ఫెయిల్యూర్ టాక్‌తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు సుధీర్ బాబు జ్ఞాన సాగర్ ద్వారకా డైరెక్షన్‌లో నటించిన హరోంహర ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రానికి మిశ్రమ స్పందన వచ్చింది. త్వరలోనే ఓటీటీలో కూడా స్ట్రీమింగ్ అయ్యేందుకు రెడీ అవుతోంది. కాగా ఇప్పుడు సుధీర్ బాబు కొత్త సినిమా వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ యాక్టర్ తాజాగా పాన్ ఇండియా సినిమాకు సంతకం చేశాడు. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి వెంకట్ కల్యాణ్ (డెబ్యూ) దర్శకత్వం వహిస్తు న్నాడు. అద్భుతమైన స్టోరీలైన్‌తో కొత్త స్టాండర్డ్ విజువల్ ఎఫెక్ట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు సమాచారం. రుస్తుం, టాయ్‌లెట్ ఏక్ ప్రేమ్ కథ, ప్యాడ్, పారి లాంటి నేషనల్ అవార్డు విన్నింగ్ సినిమాలను నిర్మించిన ప్రేర్నా అరోరా ఓ లీడింగ్ స్టూడియోతో కలిసి తెరకెక్కిస్తుండటం అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. తాజా టాక్ ప్రకారం పాపులర్ బాలీవుడ్ హీరోయిన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తుండగా.. త్వరలోనే ప్రకటన కూడా ఉండబోతున్నట్టు బీటౌన్ సర్కిల్ ఇన్ సైడ్ టాక్. 2025 మార్చిలో శివరాత్రి కానుకగా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ స్క్రిప్ట్, జోనర్ కోసం నేను ఏడాదికిపైగా అన్వేషణలో ఉన్నాను. ఈ విషయాన్ని మా ప్రేక్షకులతో పంచుకోవడానికి సంతోషిస్తున్నా. ప్రేరణ అరోరా, మా అంకితభావంతో కూడిన బృందం ప్రపంచ స్థాయి సినిమా అనుభవాన్ని మీకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తన ఎక్జయిట్‌మెంట్‌ను తెలియజేశాడు సుధీర్ బాబు.

## ఊరమాస్‌గా రామ్ డబుల్ ఇస్మార్ట్ లిరికల్ వీడియో సాంగ్



టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని ల టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ డబుల్ ఇస్మార్ట్ పూరీజగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఫస్ సింగిల్ ల ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. మేకర్స్ చెప్పినట్టుగానే మాస్ సాంగ్ ది ఇయర్‌గా ఈ పాట నిలవనుందని తాజా విజువల్స్‌తో క్లారిటీ ఇచ్చేస్తుంది పూరీ టీం. మాస్ మ్యూజిక్ జాతర ఉండబోతుంది.. వేచి ఉండండి.. అంటూ డబుల్ ఇస్మార్ట్ గెటప్‌లో స్టైలిష్‌గా నడుచుకుంటూ వెళ్తున్న రామ్ లుక్‌తో ఇప్పటికే ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇస్మార్ట్ శంకర్‌కు స్పీకర్ దద్దరిల్లిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ మరోసారి అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు తాజా సాంగ్‌తో అర్థమైపోతుంది. డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ అంటూ ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.



## విక్కీ కౌశల్, తృప్తి డిమ్రి పార్టీ సాంగ్..

విక్కీ కౌశల్, అమ్మి విర్క్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం ఆనంద్ తివారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. నేహా ధూపియా కీలక పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రం జులై 19న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఏదో ఒక అప్‌డేట్‌తో ప్రమోషన్స్ వేగవంతం చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి తొలి పాట రేపు లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. సాంగ్ సూపర్ స్టైలిష్‌గా ఉండబోతున్నట్టు ప్రోమో చెప్పకనే చెబుతోంది. పాపులర్ సింగర్, ర్యాపర్ విక్కీ కౌశల్ కాంబోలో తొలిసారి వస్తున్న ఈ పార్టీ యాంథెమ్ గురించి క్యూరియాసిటీతో ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ఈ చిత్రాన్ని ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నారు. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియో (పోస్ట్ థియాట్రికల్) స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు, ప్రమోషన్స్ తో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ అవుతోంది.





**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com